TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 95 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ గురువారం.30.10.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




# అప్రమత్తంగా ఉండాలి





హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: మొంథా తుపాన్ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వర్షాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బుధవారం సీఎం అధికారులతో మాట్లాడి వారికి దిశానిర్దేశం చేశారు. వరి కోతల సమయం కావడం% పలు చోట్ల కళ్లాల్లో ధాన్యం ఆరబోసిన నేపథ్యంలో ఎటువంటి నష్టం వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మొంథా తుపాను ప్రభావం ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్, ఉమ్మడి నల్గొండ జిల్లాల్లో అధికంగా ఉందనీ, హైదరాబాద్ సహా ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తుండడంతో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని సీఎం ఆదేశించారు.

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ జంక్షన్‌లో గోల్కొండ ఎక్స్‌ప్రెస్, గుండ్రాతిమడుగు స్టేషన్‌లో కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లు నిలిచిపోవడం.. పలు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే అధికారులు దారి మళ్లించిన నేపథ్యంలో ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మొంథా తుపాన్ ప్రభావం అధికంగా ఉన్న జిల్లాల్లో ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు సమన్వయం చేసుకోవాలనీ, జిల్లా కలెక్టర్లు ఆయా బృందాలకు తగిన మార్గదర్శకత్వం వహించాలని సీఎం సూచించారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదమున్నందున లోతట్టు ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని సంబంధిత శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు.

పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచాలన్నారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాలు, లోలెవల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలన్నారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని సీఎం ఆదేశించారు. తుపాను ప్రభావంతో వర్షపు నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదమున్నందున నగర, పురపాలక, గ్రామ పరిపాలనా సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సూచించారు.

వైద్యారోగ్య శాఖ తగినంత మందులు అందుబాటులో ఉంచుకోవాలనీ, అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రాణ, ఆస్తి నష్టం, పశు నష్టం చోటు చేసుకోకుండా జాగ్రత్తలు వహించాలని సీఎం సూచించారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో సాగాలన్నారు. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# రాష్ట్రంలో పాలన పడకేసింది




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో పాలన పడకేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. బుధవారం హైదరాబాద్‌లో ని తెలంగాణ భవన్‌లో జరిగిన మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ అనుసరిస్తున్న విధానాల వల్ల రాష్ట్రంలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని అవేదన వ్యక్తం చేశారు. రైతులు పండించిన ధాన్యం, పత్తి కొనుగోలు చేసే పరిస్థితే లేదని చెప్పారు. అన్నదాతలకు బోనస్, పెట్టుబడి సాయం, విత్తనాలు, ఎరువులు కూడా అందట్లేదని అన్నారు. ఎరువుల కోసం క్యూలో నిలబడి రైతులు చనిపోయే దుస్థితి రాష్ట్రంలో నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. రూ.73వేల కోట్లు రైతుబంధు రూపంలో రైతుల ఖాతాలో వేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని గుర్తు చేశారు. రెండు లక్షల ఉద్యోగాలు, యువతులకు స్కూటీ, మహిళలకు నెలకు రూ.2500, తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ మాట తప్పిందంటూ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్రీ బస్ పేరు చెప్పి.. ఆ డబ్బులు పురుషుల నుంచి లాక్కుంటున్నారని ఎద్దేవా చేశారు. పదే పదే ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్.. ఒక్క ఇల్లు కూడా కట్టకపోగా.. వేలాది ఇండ్లను నేలమట్టం చేస్తున్నదని మండిపడ్డారు. పెద్దల ఇండ్ల జోలికి వెళ్లని హైడ్రా.. పేదల ఇండ్లు కనిపిస్తే కూల్చేస్తోందని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామంటూ బీసీలను కాంగ్రెస్ సర్కార్ మోసం చేస్తోందని విమర్శించారు. పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ చేస్తేనే జరుగుతుందని తాము ముందే చెప్పినా, ఈ ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని మండిపడ్డారు. కనీసం తమ పదవి కాలంలోనైనా బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని హితవు పలికారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్‌ను గెలిపించి కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

# మాజీమంత్రి హరీశ్‌రావుకు పితృ వియోగం




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయన భౌతిక కాయానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాళులర్పించారు. తన బావతో ఉన్న అనుబంధాన్ని స్మరించుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. సమాచారం తెలిసిన వెంటనే కేసీఆర్ హరీశ్‌రావుకు ఫోన్ చేసి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. సత్యనారాయణ పార్థివ దేహాన్ని అభిమానులు, బీఆర్ఎస్ శ్రేణులు, ఇతర ప్రముఖుల సందర్శనార్థం హైదరాబాద్ కోకాపేటలోని క్రిన్స్‌విల్లాస్‌లో ఉంచారు. మంగళవారం మధ్యాహ్నం ఫిల్మ్‌నగర్‌లోని మహాప్రస్థానంలో ఆయన అంత్యక్రియలు నిర్వహించారు.

సీఎం రేవంత్‌రెడ్డి సంతాపం

తన్నీరు సత్యనారాయణ మృతిపట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంతాపం ప్రకటించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. హరీశ్‌రావు కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎంపీ ఈటల రాజేందర్, పీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్ సత్యనారాయణ భౌతిక కాయానికి నివాళులర్పించారు. హరీశ్‌రావు తండ్రి సత్యనారాయణ రావు మరణం పట్ల సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు. మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క వేర్వేరు ప్రకటనల్లో సంతాపం ప్రకటించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు, పలువురు బీఆర్ఎస్ నేతలు, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలియజేశారు.

# పోలీసులకు మరోసారి చిరంజీవి ఫిర్యాదు



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: మెగాస్టార్ చిరంజీవి మరోసారి పోలీసులను ఆశ్రయించారు. సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో తనపై అభ్యంతరకర పోస్టులు పెడుతున్నారని దయా చౌదరి అనే వ్యక్తిపై బుధవారం సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇటీవల హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు చిరంజీవి దాఖలు చేసిన పిటిషన్‌పై తీర్పు ఇచ్చినప్పటికీ, ఇంకా అదే తరహా పోస్టులు కొనసాగుతున్నాయని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. సంబంధిత వ్యక్తులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. చిరంజీవి ఫిర్యాదు ఆధారంగా సైబర్ క్రైమ్ పోలీసులు కేసు విచారణ ప్రారంభించారు.

డీప్ ఫేక్‌లపై ఇప్పటికే చర్యలు

ఇటీవల కొందరు ఏఐ టెక్నాలజీ సాయంతో చిరంజీవి ఫొటోలను మార్ఫింగ్ చేసి, అశ్లీల వీడియోలు రూపొందించి పలు వెబ్‌సైట్లలో వైరల్ చేశారు. దీనిపై చిరంజీవి అప్పట్లోనే సైబర్ క్రైమ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. అదే విషయమై సిటీ సివిల్ కోర్టును కూడా సంప్రదించారు. చిరంజీవి అనుమతి లేకుండా ఆయన పేరు, ఫొటోలు, వాయిస్‌ను ఎవరూ ఉపయోగించకూడదని కోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

# 550 మంది నకిలీ వైద్యులపై కేసులు

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: రాష్ట్రవ్యాప్తంగా 550 మంది నకిలీ వైద్యులపై కేసులు నమోదు చేసినట్టు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ (టీజీఎంసీ) వైస్ చైర్మెన్ డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అర్హత లేకుండా యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్స్, పెయిన్ కిల్లర్స్, గర్భవిచ్ఛిత్తి మందులను తప్పుగా వాడుతుండటంతో కిడ్నీలు, లివర్, హార్మోన్ వ్యవస్థకు నష్టం కలుగుతోందని తెలిపారు.దీంతో ప్రజల ఆరోగ్యం ప్రమాదం లో పడుతోందని హెచ్చరించారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్యారోగ్య అధికారి డాక్టర్ ఉమాగౌరి, రంగారెడ్డి జిల్లా వైద్యారోగ్య అధికారి డాక్టర్ లలితా దేవి నకిలీ వైద్యులపై చట్టపరమైన చర్యలు తీసుకున్నారని ఆయన ప్రశంసించారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్ డాక్టర్ రవీందర్ నాయక్‌ను కలిసి, అన్ని జిల్లాల డీఎంహెచ్‌ఓల సమన్వయంతో ముందుకెళ్ల నున్నట్టు తెలిపారు. మెడికల్ కౌన్సిల్ అందించిచిన ఫిర్యాదులు, నమోదు చేసిన క్రిమినల్ కేసుల ఆధారంగా రంగారెడ్డి జిల్లా వైద్యారోగ్య అధికారి డాక్టర్ లలితాదేవి 17 నకిలీ క్లినిక్స్, ఫస్ట్ ఎయిడ్ సెంటర్లపై దాడులు జరిపి చట్ట ప్రకారం సీజ్ చేశారని అభినందించారు.

# రన్నింగ్ బండి ఎక్కాలి - మూలకు పడ్డ కారెక్కొద్దు



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: 'రన్నింగ్ బండి ఎక్కితేనే మీరు చేరాల్సిన చోటుకు చేరుతారు. మూలకుపడ్డ కారు ఎక్కితే అక్కడే ఉంటారు. ముందుకు పోలేరు. అందుకే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయండి' అని రవాణా శాఖ మంత్రి పొన్నంప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీ నాయకులు అల్లం భాస్కర్, చరణ్‌కౌశిక్ యాదవ్, బొమ్మ శ్రీరామ్‌తో కలిసి మంత్రి విలేకర్లతో మాట్లాడారు. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు. సంక్షేమం, అభివృద్ధికి జూబ్లీహిల్స్ ప్రజలు పట్టం కట్టాలని కోరారు. బీఆర్ఎస్ అధికారంలో లేదనీ, ఆ పార్టీకి ఓట్లు వేసినా ఉపయోగం లేదని తెలిపారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక వ్యక్తుల మధ్య జరుగుతున్నవి కాదనీ, అభివృద్ధి, అబద్ధాలకు మధ్య జరుగుతున్న పోరాటమని చెప్పారు. జూబ్లీహిల్స్ ప్రాంతంలో బండలను కరిగించి. పేదలకు ఇంటి పట్టాలివ్వడంతోపాటు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు కట్టించిందని గుర్తుచేశారు.

ఆ ప్రాంతంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేసింది కూడా తమ ప్రభుత్వమేనని తెలిపారు. పదేండ్లుగా బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి చెప్పకుండా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను రౌడీ అంటూ ముద్ర వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను పట్టించుకోని బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు ఆటోలో ప్రయాణం చేస్తూ రాజకీయ డ్రామాలు చేస్తున్నారని విమర్శించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పదేండ్లలో ఈ నియోజకవర్గానికి ఏం చేశారని ప్రశ్నించారు. రామచందర్‌రావు బీజేపీ అధ్యక్షులుగా కాకుండా యూసుఫ్‌గూడ డివిజన్ అధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు 'ఢిల్లీలో దోస్తీ, గల్లీలో కుస్తీ'లా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.

కాంగ్రెస్‌లో చేరిన వివిధ పార్టీల కార్యకర్తలు

కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల పలువురు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై ఎంతో మంది నాయకులు, కార్యకర్తలు హస్తం గూటి కి చేరుతున్నారని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



రోడ్డు పనుల గురించి తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా



రోడ్డు పనుల గురించి అడిగి తెలుసుకుంటున్న జిల్లా పాలన అధికారి పక్కన పంచాయతీరాజ్ ఈ ఈ శివరాం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు రహదారి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. బుధవారం భీంపూర్ మండలంలోని గొల్లఘాట్ గ్రామంలో పీఎం–జన్మన్ పథకం ద్వారా మంజూరైన రహదారి పనులను కలెక్టర్ పరిశీలించారు. పనులు తక్షణమే ప్రారంభించి, నిర్ణీత గడువులో పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌తో పాటు పంచాయతీ రాజ్ విభాగం ఈఈ శివరాంను ఆదేశించారు. గ్రామీణ రహదారులు పూర్తి అయితే ప్రజలకు రాకపోకలు సులభమవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామ ప్రజలు తాగునీటి సరఫరా లోపం గురించి తెలియజేయగా, కలెక్టర్ వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భీంపూర్ మండలం జెడ్పీ రోడ్డునుంచి గొల్లఘాట్ వరకు 5 కిలోమీటర్ల రహదారి పనికి రూ. 448.00 లక్షలు, అదేవిధంగా ఆదిలాబాద్ రూరల్ మండలం జెడ్పీ రోడ్డునుంచి బుర్కి వరకు 7 కిలోమీటర్ల రహదారి పనికి రూ. 614.00 లక్షలు అంచనా వ్యయంతో పీఎం–జన్మన్ నిధులు మంజూరయ్యాయని కలెక్టర్ తెలిపారు. అనంతరం పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, శానిటేషన్ కార్యక్రమాలు, ప్రజా సేవల అమలుపై సమీక్ష నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి సతీష్ సంబంధిత వివరాలను అందించారు అదే విధంగా గ్రామంలోని ఎంపీపీ పాఠశాలను సందర్శించిన కలెక్టర్, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని సూచిస్తూ, విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించారు. భోజన స్టాక్, విద్యార్థుల హాజరును పరిశీలించారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అత్యవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పథకాల ప్రయోజనం ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఆదిలాబాదు గ్రామీణ మండలం అశోదబుర్కి గ్రామానికి పంచాయతీ రాజ్ శాఖ ద్వారా చేపడుతున్న పీఎం జన్మన్ రోడ్డు పనులను పరిశీలించి ఇంజనీరింగ్ అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈఈ శివరాం, తహసీల్దార్ నలంద ప్రియ, ఉపాధ్యాయుడు లక్ష్మీకాంత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందిన రోగి అంశంపై రిమ్స్ డైరెక్టర్ డా. జై సింగ్ రాథోడ్ స్పష్టీకరణ ఇచ్చారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రిమ్స్ డాక్టర్ జై సింగ్ రాథోడ్

అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందిన రోగి అంశంపై రిమ్స్ డైరెక్టర్ డా. జై సింగ్ రాథోడ్ స్పష్టీకరణ ఇచ్చారు. బుధవారం సాయంత్రం ఆసుపత్రి డైరెక్టర్ ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బేలా మండలం సదల్పూర్ గ్రామానికి చెందిన టీకం పోతుభాయి అక్టోబర్ 6న రిమ్స్‌లో చేరినట్లు తెలిపారు. రోగిపై అక్టోబర్ 7న సీటీ స్కాన్, 11న ఎంఆర్ఐ పరీక్షలు నిర్వహించామని చెప్పారు. రోగి స్థితిని స్వయంగా పరిశీలించి, మెరుగైన చికిత్స అందించాలంటూ జనరల్ మెడిసిన్ విభాగ వైద్యులకు సూచించినట్లు తెలిపారు. వ్యాధి పూర్తి నిర్ధారణ కోసం కాంట్రాస్ట్ ఎంఆర్ఐ అవసరమని రేడియాలజీ నిపుణులు సూచించగా, ఆ ఇంజక్షన్ సాధారణంగా అరుదుగా ఉపయోగించే ఔషధమని చెప్పారు. ఆ ఔషధం ప్రభుత్వ టెండర్ జాబితాలో లేకపోవడంతో స్థానిక ఔషధ సరఫరాదారులను సంప్రదించగా అందుబాటులో లేదని, అనంతరం హైదరాబాద్‌లోని ఏజెన్సీలను సంప్రదించినప్పటికీ వరుస సెలవుల కారణంగా సరఫరా ఆలస్యమైందని వివరించారు. అయితే మానవతా దృక్పథంతో వెంటనే చర్యలు తీసుకొని ఆ ఔషధం ఆసుపత్రిలో అందుబాటులో ఉండేలా రిమ్స్ యాజమాన్యం ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రోగి కుటుంబ సభ్యులకు పరిస్థితి వివరించగా, వారి అభ్యర్థన మేరకు డిశ్చార్జ్ చేసినట్లు తెలిపారు.

అనంతరం ఔషధం లభ్యమైందని కుటుంబానికి రిమ్స్ యాజమాన్యం సమాచారం ఇచ్చినట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ రాజార్షి షా ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి స్వయంగా బేలా మండలం సదల్పూర్ గ్రామానికి వెళ్లి రోగి కుటుంబానికి వివరాలు తెలియజేసి, రిమ్స్‌లోనే చికిత్స కొనసాగించవచ్చని సూచించినట్లు డైరెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో రిమ్స్ ఆసుపత్రి వైద్యులు, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రజలకు నెస్లే సంస్థ నుంచి నిత్యావసర కిట్ల అందజేత




అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి భారీ వర్షాలు, వరదల కారణంగా నష్టపోయిన ప్రజలకు సాయంగా నిత్యావసర సరుకులతో కూడిన కిట్లను నెస్లే సంస్థ తరఫున జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కు బుధవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్లో అందజేశారు. జిల్లాలో వరదల వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద ప్రజలకు సాయం అందించాలనే ఉద్దేశంతో నెస్లే సంస్థ మొత్తం 600 నిత్యావసర సరుకుల కిట్లను అందజేసిందని కలెక్టర్ తెలిపారు. ఈ కిట్లు వరదల కారణంగా నష్టపోయిన కుటుంబాలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని కలెక్టర్ అన్నారు. సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చిన నెస్లే సంస్థ ప్రతినిధులను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో నెస్లే సంస్థ మేనేజర్ వసీం అహ్మద్, బోస్కో నెట్ ప్రతినిధి సత్యనారాయణ, ధపాస్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా టెక్నికల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పత్తి రెడ్డి వినోద్ సన్మానించిన మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ అక్టోబర్ 29 మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జగిత్యాల జిల్లా టెక్నికల్ అసిస్టెంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పత్తిరెడ్డి వినోద్ కుమార్ రెడ్డిని బుధవారం ఇబ్రహింపట్నం మండలం తిమ్మపుర్ గ్రామంలో ఇబ్రహింపట్నం మాజీ ఎంపిపి నెరెళ్ళ దేవేంధర్ శాలువాతో సన్మానించి, నియమకం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సల్ల గంగ నర్సయ్య, రాజేశుని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీహెచ్‌సీలు, సబ్‌సెంటర్ పనులు వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించేందుకు నిర్మాణంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప ఆరోగ్య కేంద్రాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు స్థానికంగానే వైద్య సేవలు అందేలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే కొనసాగుతున్న పనులను నాణ్యత ప్రమాణాలతో నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణ పనుల పురోగతిని రోజువారీగా పర్యవేక్షించాలని, పనుల్లో నాణ్యతకు లోటు లేకుండా ఉండాలని ఆదేశించారు. అలాగే, వరద వలన దెబ్బ తిన్న పనుల పురోగతిని కూడా కలెక్టర్ సమీక్షించారు. ప్రతి ప్రాజెక్ట్ పై పనుల వేగం పెంచాలని సూచించారు. ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ దృష్ట్యా ఈ పనులకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఇంజనీరింగ్ శాఖల మధ్య సమన్వయం సాధించి అడ్డంకులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ చందు జాదవ్, ఈఈ ఇరిగేషన్ అనిల్, డిఈ పిఆర్ తుకారాం తదితర అధికారులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు తప్పనిసరి వేయించాలి

## పశు వైద్యాధికారి డాక్టర్ శైలజ



ఇబ్రహీంపట్నం అమృత తెలంగాణ అక్టోబర్ 29 జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం పశు వైద్యాధికారి డాక్టర్ శైలజ, పాడి రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు తప్పనిసరిగా వేయించాలని సూచించారు. ఇబ్రహింపట్నం మండలంలోని గ్రామాల్లో అక్టోబర్ 15 నుండి నవంబర్ 13 వరకు పశువులకు టీకాలు వేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఆరు నెలలకోసారి టీకాలు వేయించుకోవడం ద్వారా గాలికుంటు వ్యాధి వల్ల కలిగే నష్టాలను నివారించవచ్చని ఆమె రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గోపాల మిత్ర, పలువురు పాడి రైతులు పాల్గొన్నారు.

# దళితుల పట్టా భూమాల్లో అక్రమంగా మట్టి రోడ్డు...

. దళితుల భూముల్ని రక్షించి వీడిసి సభ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన జిల్లా అంబేద్కర్ సంఘం నాయకులు......



తాసిల్దార్ కు వినతి పత్రం అందజేస్తున్న నిర్మల్ జిల్లా అంబేద్కర్ సంఘం నాయకులు

నిర్మల్ జిల్లా సోన్, అక్టోబర్ 29 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా సోన్ మండలంలోని పాక్ పట్ల గ్రామంలో దళితుల భూమిని దౌర్జన్యంగా ఆక్రమించిన గ్రామ విడీసీ సభ్యులపై చర్యలు తీసుకొని దళితుల భూమిని తిరిగి వారికి అప్పగించాలని కోరుతూ బుధవారం రోజు అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ ఆధ్వర్యంలో సోన్ తాసిల్దార్, ను కలిసి వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుంటోల్ల వెంకటస్వామి మాట్లాడుతూ పాక్పట్ల గ్రామంలోని బోర ముత్యం, బోర చిన్న గంగన్న, బోర నడిపి నరసయ్య కి చెందిన భూమిలో బుధవారం రోజు ఉదయం ఏడు గంటల సమయంలో వీడీసీ సభ్యులు అందరూ వచ్చి దౌర్జన్యంగా వారి అనుమతి లేకుండా వారి పట్టా భూములలో మట్టి రోడ్డును వేశారని వెంటనే ఎమ్మార్వో స్పందించి వారి భూమిలో వేసిన రోడ్డును తొలగించి దళితులను రక్షించాలని వారి భూములను పరిరక్షించాలని అన్నారు జిల్లా నాయకులు బక్కూరి రవీందర్, సుధీర్, రమేష్, బోర ముత్యం, బోర చిన్న గంగన్న, బోర నడిపి నరసయ్య, బోర శ్రీనివాస్ తదితరలు ఉన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలని హైదరాబాద్ లో ధర్నా

రాజన్న సిరిసిల్ల : పవర్ లూమ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నవంబర్ 20న హైదరాబాదులోని చేనేత జౌళి శాఖ కమిషనర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూశం రమేష్ అన్నారు. సిరిసిల్లలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పవర్లూమ్ కార్మికులకు వర్కర్ టు ఓనర్ పథకాన్ని అమలుపరచాలని, ప్రభుత్వ చీరలకు యారన్ సబ్సిడీ అమలు చేయాలని, పవర్లూమ్ కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పవర్లూమ్,విద్యుత్ సమస్య పరిష్కరించి బ్యాక్ బిల్లింగ్ వెంటనే విడుదల చేయాలని, ఇతర రాష్ట్రాల కార్మికులకు రావలసిన సబ్సిడీ అందించాలని తదితర డిమాండ్లతో నవంబర్ 20న హైదరాబాద్ లో చేనేత జౌళి శాఖ కార్యాలయం ముందు జరిగే ధర్నాను కార్మికులు విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి చేనేత పవర్లూమ్ రాష్ట్ర అధ్యక్షులు చెరిపెల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ పాల్గొననున్నారు. ప్రభుత్వం 20వ తేదీ లోపు సమస్యలన్నీ పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# పకడ్బందీగా వరి కొనుగోలు: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



వడ్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎటువంటి లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు బుధవారం లోకేశ్వరం మండలంలోని హవర్గా గ్రామంలో పీఏసీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో తూకపు యంత్రాలు, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్స్, టార్పాలిన్లు సరిపడినన్ని అందుబాటులో ఉన్నాయా అని తనిఖీ చేశారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సదుపాయాలను సమకూర్చాలని సూచించారు. కేంద్రంలో నిర్వాహకుల వివరాలు, మద్దతు ధర, టోల్ ఫ్రీ నంబర్ వివరాలు స్పష్టంగా కనిపించేలా ఫ్లెక్సీలు తప్పనిసరిగా ఉంచాలని సూచించారు. టెంట్, త్రాగునీటి వంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకురాగానే రసీదులు జారీ చేయడంతో పాటు, వారి బ్యాంకు వివరాలను సక్రమంగా నమోదు చేసి, పంట రుసుము సకాలంలో రైతుల ఖాతాల్లో జమ అయ్యేలా చూడాలని సూచించారు. అన్ని రకాల రిజిస్టర్లు పకడ్బందీగా నిర్వహించాలని పేర్కొన్నారు. రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం పంటకు మద్దతు ధర కల్పిస్తోందని, రైతులు తమ పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకే ఇవ్వాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేట్ వ్యాపారులకు అమ్మి నష్టపోవద్దని సూచించారు. ధాన్యాన్ని శుభ్రపరిచి, తగిన తేమ శాతం కలిగిన తర్వాత మాత్రమే తూకానికి ఇవ్వాలన్నారు. వరి కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా, టోల్ ఫ్రీ నంబర్ 9182958858 ను సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డి సి ఓ నర్సయ్య, జిల్లా పౌర సరఫరా అధికారి రాజేందర్, పౌర సరఫరాల మేనేజర్ సుధాకర్, తహసీల్దార్ భోజన్న, ఎం పి డి ఓ రామకృష్ణ, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గుంతలమయంగా జన్నారం బస్టాండ్




జన్నారం :అమృత్ తెలంగాణ: అధిక వర్షాలకు జన్నారం బస్టాండ్ ఆవరణ ముందు లోతైన గుంతలు ఏర్పడ్డాయి. దీంతో ఆర్టీసీ బస్సులు లోపలికి వెళ్లడానికి, బయటకు రావడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. బస్సుల కింది భాగం నేలకు తగిలేంత లోతుగా గుంతలు ఉండటంతో ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉందని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు వెంటనే గుంతలను పూడ్చాలని వారు కోరుతున్నారు. జన్నారం బస్టాండ్ ఆదిలాబాద్ మంచిర్యాల్ నిర్మల్ జిల్లాలకు వెళ్లే ప్రధాన మార్గమధ్యలో ఉండడంతో రోజు వందలాది బస్సులు వస్తు పోతూ ఉంటాయి, ఎలా అది మంది ఈ బస్సులలో ప్రయాణం సాగిస్తూ ఉంటారు. బస్టాండ్ ముందు గుంతలు పడడంతో బస్సులు నడిపే డ్రైవర్లకు ఇబ్బందికరంగా మారుతుంది.

# అంతర్ రాష్ట్ర దొంగల ముఠా నాయకుడు అరెస్ట్

## జగిత్యాల అదిలాబాద్ నిర్మల్ జిల్లాలలో చోరీలు





జగిత్యాల అమృత్ తెలంగాణ అక్టోబర్ 29: తేదీ 13.10.2025 రోజున తెల్లవారుజామున జగిత్యాల జిల్లాలోని ధరూర్ గ్రామాలలో నాలుగు ఇండ్లలో జరిగిన దొంగతనాలు, తేదీ 02.10.2025 నాడు మెట్పల్లి వైన్ షాప్ దగ్గర దొంగతనాలు చేసిన నిందితుడు అరెస్టు చేయడమైనది.

ప్రెస్ మీట్లో వివరాలు వెల్లడించిన జగిత్యాల డియస్పి, డి.రఘుచందర్.

ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల రూరల్ సిఐ డి.సుధాకర్, జగిత్యాల రూరల్ యస్.ఐ ఎన్. సదాకర్, మెట్టుపల్లి యస్ఐ, పి. కిరణ్ కుమార్ లతో మూడు టీమ్స్ నూ ఏర్పాటు చేసిన జగిత్యాలడియస్పి,డి.రఘుచందర్ పట్టుకున్న టీమ్స్ నూ అభినందించిన జగిత్యాల. ఎస్పీ అశోక్ కుమార్. వివరాలలోకి వెళ్ళితే,

నిందితుడి పూర్తి వివరాలు:

ముక్కెర అనిల్ తండ్రి:రంగనాథ్ 30 సం లు కులం: వడ్డెర, కర్మాన రోడ్, బాస్మత్ తాలూక, హింగోలి జిల్లా ,మహారాష్ట్ర.

రికవరీ కాబడిన సొత్తు:

1. గోల్డ్ చెవి కమ్మలు- 1 జత, గోల్డ్ రింగ్స్-4, గోల్డ్ చైన్లు-2,
2. సిల్వర్ పట్టీలు-6 జతలు, సిల్వర్ బ్రస్లెట్స్-2

గతం లో రికవరీ కాబడిన సొత్తు:

3. గోల్డ్ చైన్ లు-2 ,గోల్డ్ రింగ్-1, గోల్డ్ చైన్-1, గోల్డ్ నోస్ పిన్-1, గోల్డ్ చెవి కమ్మలు-1 మరియు గోల్డ్ రింగ్ -1 మొత్తం 24.5 గ్రాములు
4. నగదు:: 19000/- రూపాయలు
5. షిఫ్ట్ డిజైర్ కార్ బి నంబర్. TS01EM7886.

6.ఫోన్లు 2.వన్ ప్లేస్ ఫోన్,శాంసంగ్ కి ప్యాడ్ ఫోన్. 7.ఫేస్ మాస్కులు-3 గ్లోజులు -3 8.స్క్రూ డ్రైవర్-1

తేదీ:13.10.2025 రోజున జగిత్యాల జిల్లాలోని జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ధరూరు గ్రామంలో తెల్లవారుజామున ఇంటి తాళాలు పగలగొట్టి ఇంటిలో గల బంగారు, వెండి,నగదును దొంగిలించినారని అని ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీస్ వారు కేసు నమోదు చేయగా, జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్,ఆదేశాల మేరకు జగిత్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ ఆధ్వర్యంలో జగిత్యాల రూరల్ ఎస్సై ఎన్ సధాకర్, మెట్పల్లి ఎస్సై పి కిరణ్ కుమార్, బీర్పూర్ ఎస్సై రాజు, ఏఎస్ఐ ఎమ్ సత్తయ్య,కానిస్టేబుల్ ఎమ్.శ్రీనివాస్, ఏ.మోహన్,ఎస్, రమేష్, ఎన్,శ్రీనివాస్, ఎస్,కిరణ్, ఎస్.విశాల్, ప్రణయ్, ఆంజనేయులు, సత్యనారాయణ సాంకేతిక పరిజ్ఞాన నిపుణులైన మల్లేష్, మహేష్, రాజశేఖర్ లతో స్పెషల్ గా మూడు టీమ్ ఏర్పాటుచేసి నిందితులకు గురించి గాలింపు చర్యలు చేపట్టి, సాంకేతిక పరిజ్ఞానంతో కొద్దిరోజుల క్రితం ముగ్గురు నిందితులను పట్టుకొని బంగారు ఆభరణాలు రికవరీ చేయడం జరిగింది, నిందితులను జైలు కు పంపడం జరిగినది. ఈ కేసులో పరారీలో ఉన్న మార్కులే అనిల్ ను పట్టుకోవడం కోసం రూరల్ ఎస్సై ఎన్ సధాకర్ తో పాటు ఎమ్.శ్రీనివాస్, ఏ,మోహన్, ఏండి ఉమర్, మహేందర్, ఎన్ శ్రీనివాస్ మరొక టీం ను ఏర్పాటు చేయగా వెతికే క్రమంలో ఈ రోజు చెల్గల్ శివారు లో నమ్మదగిన సమాచారం మేరకు అతన్ని పట్టుకొని నిందితుడి వద్ద నుండి వెండి, బంగారు ఆభరణాలు రికవరీ చేయడం జరిగింది. అని తెలిపారు

# గడ్డం అఖిల్ రెడ్డి కుటుంబాన్ని ఓదర్చున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఇటీవల గుండెపోటుతో అకాల మరణం పొందిన కాంగ్రెస్ నాయకులు గడ్డం అఖిల్ రెడ్డి కుటుంబాన్ని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా బేల మండలం సిర్సన్న గ్రామంలోని అయన స్వగృహంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ సంతాపాన్ని తెలియజేసారు. అతితక్కువ వయస్సులోనే ఎంతోమంది ఆత్మీయులను సంపాదించుకుని, కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషించిన అఖిల్ రెడ్డి మానమధ్యన లేకపోవడం ఎంతో బాధాకరమైన విషయమని ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి విచారం వ్యక్తం చేసారు. వారి వెంట మావల మండల్ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, నలిమేల నవీన్ రెడ్డి, సునీల్ జాదవ్, సంతోష్ గోవింద్ తదితరులు ఉన్నారు.



# మరోసారి కంది శ్రీనివాస్ రెడ్డి పరామర్శించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్



అమృత్ తెలంగాణ బేల న్యూస్ ఇటీవలే కంది శ్రీనివాస్ రెడ్డి బావమరిది అఖిల్ రెడ్డి గుండెపోటుతో మృతి చెందారు ఆయన అంత్యక్రియల్లో పాల్గొన్న ఆడే గజేందర్ స్వగ్రామం బేల మండలంలోని సిరిసన్న గ్రామంలోని వారి ఇంటికెళ్ళి, చిత్రపటానికి పూల మాల వేసి మరోసారి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



జగిత్యాల అమృత్ తెలంగాణ అక్టోబర్ 29:తుఫాన్ నేపథ్యంలో జిల్లాలో 2 రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ కారణంగా జిల్లాలో అక్టోబర్ 29, 30 తేదీలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని మరియు అందరు అధికారులు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. నీటి వనరులలో నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఎక్కడ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా మత్స్యకారులు ఎవరూ చేపల వేటకు వెళ్ళవద్దని సూచించారు. కల్వర్టులు దాటువద్దని, నీటి వనరుల సమీపంలో ప్రయాణాలు చేయవద్దని, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అత్యవసమైతే తప్ప ప్రజలు ఇండ్ల నుండి బయటకు రావద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి, జగిత్యాలచే జారీ చేయునైనది.

# కులం పేరుతో దూషించిన కేసులో నిందితుడికి 1 సంవత్సర జైలు శిక్ష, 500రూ జరిమానా



జగిత్యాల అమృత్ తెలంగాణ అక్టోబర్ 29: కులం పేరుతో దూషించడంతో పాటు దాడి చేసిన కేసులో నిందితుడు ఆదే చందు వయస్సు 27 సం లు,కల్వకుంట గ్రామానికి చెందిన వ్యక్తికి ఒక సంవత్సర కఠిన కారాగార జైలు శిక్ష, 500 జరిమాన విధిస్తూ న్యాయమూర్తి నీరజ ఈరోజు తీర్పు వెలువరించారు. కేసు వివరాల్లోకి వెళ్తే మేడిపల్లి పరిధిలోని కల్వకోట గ్రామానికి చెందిన గోడ వెంకటి (70 సంవత్సరాలు), వ్యక్తి, గేదెలను మేపుతూ జీవనం సాగిస్తున్నాడు. తేదీ 21.01.2020 న ఉదయం సుమారు 11:30 గంటల సమయంలో, గేదెలను మేపడానికి బయలు దేరినప్పుడు బస్టాండ్ సమీపానికి రాగానే అదే గ్రామానికి చెందిన ఆదె చందు (27 సంవత్సరాలు) వ్యక్తి బైక్ ను వేగంగా నడుపుతూ గేదె కు తగిలించాడు దీంతో వెంకటి వేగంగా ఎందుకు నడుపుతున్నావు అని అడగగా, చందు కోపంతో బూతులు తిట్టి, వెంకటి తలను గోడకు గుద్ది, చేతులతో కొట్టడం వల్ల వెంకటి తలకు రక్త గాయం అయ్యింది. తీవ్ర గాయాలపాలైన వెంకటి ని కుటుంబ సభ్యులు హాస్పిటల్ కు తరలించడం జరిగింది. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు సంబంధిత నిందితుడి పై కేసు నమోదు చేయగా అప్పటి మెట్ పల్లి డిఎస్పి గౌస్ బాబా దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా నిందితుడి పై కోర్టు లో నేరం రుజువు కావడంతో ఒక సంవత్సరం జైలు శిక్ష 500 రూపాయల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పును వెలువరించారు. ఈ కేసులో నిందితునికి శిక్ష పడటం లో కృషి చేసిన ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ డీఎస్పీ గౌస్ బాబా, పి.పి ఝాన్సీ, సిఎంఎస్.ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ ఉదయ్, సిఎంఎస్ మహిళా కానిస్టేబుల్ మమత లను జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ అభినందించారు.

# కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

**ఇచ్చోడ మండలం గుండాలలో ఉదయం 5 గంటల నుండి ప్రారంభం.**

**36 బైక్‌లు, 6 ఆటోలు, 2 ట్రాక్టర్లు స్వాధీనం**








అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఆదిలాబాద్ జిల్లా SP అఖిల్ మహాజన్, ఆదేశాల మేరకు, ఉట్నూర్ అదనపు SP కాజల్ సింగ్ IPS గారి ఆధ్వర్యంలో గుండాల గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. ఈ ఆపరేషన్‌లో గుండాల గ్రామ పరిధిలో మొత్తం 36 బైక్‌లు, 6 ఆటోలు, 2 ట్రాక్టర్లు తగిన రిజిస్ట్రేషన్ పత్రాలు లేకుండా గుర్తించడం జరిగింది. తరువాత అడిషనల్ SP కాజల్ సింగ్ మాట్లాడుతు, గుండాల గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలీసులు ఎల్లప్పుడూ ప్రజల శ్రేయస్సుకోసమే కృషి చేస్తారని, యువత ఎలాంటి చెడు వ్యసనాలకు బానిస కాకూడదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అలాగే సైబర్ క్రైమ్ గురించి ప్రజలకు వివరించారు. సైబర్ నేరం జరిగిన 24 గంటల లోపులో 1930 నంబరుకు కాల్ చేసి ఫిర్యాదు చేస్తే, అటువంటి నేరాలను నివారించవచ్చని చెప్పారు. అలాగే మాదకద్రవ్యాలు (గంజాయి, డ్రగ్స్) వంటి వాటికి అలవాటు పడకూడదని ప్రజలకు సూచించారు. మరియు గుండాల గ్రామ ప్రజలు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవలసిందని చెప్పడం జరిగింది. మరియు సెకండ్‌హ్యాండ్ బైక్‌లు (అన్ని పాత వాహనాలు) కొనుగోలు చేసేటప్పుడు సమస్యలు ఎదురకూడదనే ఉద్దేశ్యంతో, సెకండ్‌హ్యాండ్ బైక్ కొనుకున్న వెంటనే మీ పేరును గ్రహణ/ రిజిస్ట్రేషన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఇచ్చోడ సిఐ బండారి రాజు మరియ ఇచ్చోడ SI వి.పురుషోత్తం,గుడిహట్నూర్ ఎల్. శ్రీకాంత్, నేరడిగొండ ఇమ్రాన్, సిరికొండ పూజ,ఇచ్చోడ సర్కిల్ పోలీస్ సిబ్బంది మరియు స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

# శుభకార్యల్లో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ నిర్మల్ జిల్లా కడ్తాల్ లోని సాగర్ కన్వెన్షన్ లో జరిగిన డా. అక్షయ్ కుమార్ రెడ్డి - డా. మృదుల రెడ్డి వివాహానికి కుటుంబ సభ్యులతో కలిసి నూతన వధూవరులను ఆశిర్వదించిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి గారు.

# మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును పరామర్శించిన శాసనసభ్యులు పాయల్ శంకర్



అమృ త్ తెలంగాణ హైదరాబాద్ న్యూస్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మరణించగా హైదరాబాద్ లోని వారి నివాసానికి వెళ్లి, వారి చిత్రపటానికి నివాళులు అర్పించి హరీష్ రావు ని పరామర్శించిన అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ .

# పకడ్బందిగా సర్వే నిర్వహించాలి



బజార్ హాత్నూర్:అమృత్ తెలంగాణ: మండలంలోని దేగామా ముంపు బాధితులకు న్యాయం చేసేవిధంగా చూడాలని గతంలో జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుని కోరగా బుధవారం రెవెన్యూ అధికారులు ముంపు ప్రాంతాల్లో సర్వే నిర్వహించారు. అధికారాలతో కలిసి సర్వేలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్, ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ అధికారులతో మాట్లాడుతూ పకడ్బందిగా సర్వే నిర్వహించి, ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని, సర్వే ఆధారంగా బాధితులకు న్యాయం చేసేవిధంగా జిల్లా ఇంచార్జి మంత్రితో మాట్లాడుతానని ఎవరు అధైర్య పడవద్దు అని ఇది ప్రజా పాలన ప్రభుత్వం అని బాధితులకు తెలిపారు.

# పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి..



డిచ్ పల్లి :అమృత్ తెలంగాణ: పెండింగ్ లో ఉన్న రూ.8500 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని అఖిల భారత విద్యార్థి పరిషత్ తెలంగాణ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో డిచ్ పల్లి నిజామాబాద్ రాహదరిపై విద్యార్థులు అర్ధ నగ్న ప్రదర్శన చేశారు. ఈసందర్భంగా ఎబివిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మోహన్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న 8500 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని అన్నారు అందులో 30 కోట్లు తెలంగాణ యూనివర్సిటీ కీ రావాల్సి ఉందని అన్నారు. పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేసేంతవరకు ఏబీవీపీ పోరాటం ఆగదన్నారు. పేద మధ్యతరగతి విద్యార్థుల ఉన్నత విద్యను దూరం చేసే కుట్ర ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న కనీసం ఇప్పటివరకు విద్యార్థుల గురించి మాట్లాడిన ఎమ్మెల్యేలు, మంత్రులు మాట్లాడిన దాఖలాలు లేవన్నారు.

కాంగ్రెస్ పార్టీ నాయకులను రాష్ట్రంలో ఎక్కడ తిరగనివ్వమని హెచ్చరించారు.జూబ్లీహిల్స్ ప్రజలు ఓటు వేసే ముందు ఆలోచించాలని మీ బిడ్డలకు స్కాలర్షిప్ ఇవ్వకుండా విద్యను దూరం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రులు టెండర్ల మీద సహచర మంత్రుల మీద కామెంట్ చేయడం మీద ఉన్న ధ్యాస విద్యార్థుల మీద లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. 1200 కోట్ల స్కాలర్షిప్ బకాయిలను రిలీజ్ చేస్తాం, 1000 కోట్ల రిలీజ్ చేస్తాం అనే బేరాలు ఆడటం మానుకొని విద్యార్థులకు రావాల్సిన ప్రతి రూపాయి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్కాలర్షిప్ ప్రభుత్వం బిక్ష కాదని అది మా హక్కన్నారు.లేనిపక్షంలో రేవంత్ రెడ్డిని గద్ద దింపే వరకు ఏబీవీపీ పోరాడుతుందని అన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు రంగ ప్రవేశం చేసి రాష్ట్ర రోకో చేస్తున్న విద్యార్థులను అక్కడినుండి తరలించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ అధ్యక్షులు పృధ్వి, యూనివర్సిటీ కార్యదర్శి సమీర్, యూనివర్సిటీ ఉపధ్యక్షులు అశోక్,అక్షయ్, అజయ్ యూనివర్సిటీ సంయుక్త కార్యదర్శులు అనిల్, నవీన్, సోషల్ మీడియా ఇంచార్జ్ కార్తీక్ ,విద్యార్థి నాయకులు శివ, విజయ్, పవన్ కళ్యాణ్, రామకృష్ణ ,అభిలాష్, నెహ్రూ,రోహన్, హర్షవర్ధన్ ,నందన్ నితిన్, తదితరులు పాల్గొన్నారు.

# భైంసాలో బుధవారం - ప్రజల ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి ప్రతీ ఫిర్యాదు పై తక్షణ స్పందన బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల , బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన 8 మంది ఆర్జిదారుల ఫిర్యాదులను స్వీకరించి, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించారు ఫిర్యాదు దారుల ఎదుటే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితులకు చట్టపరంగా అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని సూచించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కుటుంబ వివాదాల పరిష్కారంలో 'షీ టీం' పాత్ర: ఈ కార్యక్రమంలో వచ్చిన కొన్ని కుటుంబ సమస్యలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ ద్వారా కుటుంబాలు తిరిగి కలుసుకోవడం జరిగింది. ప్రజలు "నిర్మల్ వరకు రావడం కష్టంగా ఉండగా, భైంసాలోనే కౌన్సిలింగ్ కల్పించడం పై ఎస్పీ గారు చూపిన ఆలోచనను బాధితులు సంతృప్తిని వ్యక్తం చేశారు.




ప్రజల నుండి ఆర్జీలు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ జానకి షర్మిల

పెండింగ్ ఫిర్యాదులపై సమీక్ష: ఈ సందర్భంగా గతంలో గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కార స్థితి, ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని పెండింగ్ లో ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలన్నారు.

# నవంబర్ 1న హైదరాబాద్ లో దళితుల ఆత్మగౌరవ భారీ ర్యాలీ..



మిర్యాలగూడ :అమృత్ తెలంగాణ: అత్యున్నత న్యాయవ్యవస్థైన సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పై దాడి జరిగితే ఇప్పటికీ కేసులు నమోదు చేయకపోవడాన్ని నిరసిస్తూ నవంబర్ 1 న ఛలో హైదరాబాద్ పేరుతో లక్షలాది మందితో దళితుల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహిస్తున్నామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ తెలిపారు. బుధవారం పట్టణంలో ఏంఆర్పిఎస్ పట్టణ కార్యవర్గ సమావేశం పట్టణ అధ్యక్షులు ఉబ్బపల్లి రాజు మాదిగ అధ్యక్షతన ఆర్యవైశ్య భవన్ లో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ " సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ స్థానంలో ఉన్న దళితుడికే రక్షణ లేకపోతే దేశంలో సామాన్య దళితులకు రక్షణ ఎలా ఉంటుందని అన్నారు. ఈ దాడి జరిగి 12 రోజుల గడుస్తున్నా ఇప్పటికీ కేసు నమోదు చేయకపోవడం దారుణమని అన్నారు. జస్టిస్ గవాయ్ స్థానంలో ఉన్నత కులాలకు చెందిన జడ్జీ ఉంటే కేసు నమోదు చేయడంలో ఇలా నిర్లక్ష్యం చేసి ఉండే వారా? అని ప్రశ్నించారు.అందుకే జస్టిస్ బిఆర్ గవాయ్ మీద జరిగిన దాడి దళితులపైన జరిగిన దాడిగా చూస్తున్నామని అన్నారు. దాడి ఘటనను నిరసిస్తూ జాతీయ స్థాయిలో దళితుల ఆత్మగౌరవ పోరాటం చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు దైద సత్యం మాదిగ, సందాల శంభయ్య, మోహన్, దైద శ్రీనివాస్ ఏల్తూరి అఖిల్, ఉబ్బపల్లి పేద్ద ఎల్లయ్య, దైద వెంకటేశ్వర్లు బొంగరాల నాగయ్య, దైద రవి, ఉబ్బపల్లి శంకర్ నందిపాటి నరేష్ , దైద గోపి, దైద శ్రీకాంత్, కత్తుల అవినాష్, దైద సాయినాథ్, ధైద శరత్ కుమార్, ఇరుగు యశ్వంత్, నాని, సాయి కొత్తపల్లి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులకు సిబ్బందికి ఎస్సే రైటింగ్ టెస్ట్




అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు పురస్కరించుకొని జిల్లా ఎస్పీ డా .జి. జానకి షర్మిల ఐపిఎస్ ఆదేశానుసారం ఏఆర్ ముఖ్య కార్యాలయం లో పోలీస్ సిబ్బందికి ఎస్సే రైటింగ్ కాంపిటేషన్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ వరకు పని చేయు ప్రదేశంలో లింగ వివక్ష అనే అంశంపై ఎస్సే రైటింగ్ నిర్వహించడం జరిగింది. ఎస్ఐ నుండి ఆ పై స్థాయి అధికారి వరకు గ్రౌండ్ లెవెల్ లో పోలీసులు బలోపేతం చేయడం అనే అంశంపై ఎస్సే రైటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కాంపిటీషన్ లో ఐదుగురు ఆర్ .ఎస్. ఐ లు,46 మంది హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. ఇందులో కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ వరకు ముగ్గురిని సెలెక్ట్ చేసి, ఎస్ఐ నుండి పై స్థాయి అధికారి వరకు ముగ్గురిని సెలెక్ట్ చేసి, ఆరుగురు పేర్లను రాష్ట్ర స్థాయికి పంపించడం జరుగుతుంది. పోలీస్ అమరవీరుల సంస్మరణం వారోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రాష్ట్రస్థాయిలో సెలెక్ట్ అయిన పోలీస్ అధికారులకు సిబ్బందికి అప్రిసియేషన్ సర్టిఫికెట్, నగదు రివార్డు అందజేయడం జరుగుతుంది.

# హమ్మయ్య ఆ హీరోయిన్ హిట్టు కొట్టిందోచ్..!



రొమాంటిక్ సినిమాతో కెరీర్ మొదలు పెట్టిన కెతిక శర్మ తెరంగేట్రం చేసిన 4 ఏళ్ల తర్వాత హిట్ అందుకుంది. అందాల భామ కెతిక శర్మ ఆకాష్ పూరీ చేసిన రొమాంటిక్ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. అంతకుముందు డబ్ స్మాష్ వీడియోలతో సోషల్ మీడియాలో క్రేజీ ఫాలోయింగ్ ఏర్పరచుకున్న అమ్మడు తెలుగు ఆఫర్ అందుకోగానే సూపర్ అనిపించుకుంది. ఐతే రొమాంటిక్ సినిమాలో కెతిక గ్లామర్ షో మెప్పించినా సినిమా వర్క్ అవుట్ కాలేదు. ఇక ఆ తర్వాత అశ్వద్ధామ చేసినా అది తుస్సుమన్నది. హీరోయిన్ గా చేసిన సినిమాలు ఫ్లాప్ అయితే ఆ కథానాయికలకు అవకాశాలు రావడం కష్టం. కెతిక విషయంలో కూడా అదే జరిగింది. ఈ క్రమంలోనే పవన్ కళ్యాణ్, సాయి ధరం తేజ్ చేసిన బ్రో సినిమాలో కూడా నటించింది కెతిక. అది కూడా అంతగా కెరీర్ కి హెల్ప్ అవ్వలేదు. ఐతే కెరీర్ డైలమాలో పడిన ఈ అమ్మడు శ్రీవిష్ణు సినిమా ఛాన్స్ అందుకుంది. సింగిల్ అంటూ వచ్చిన సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. వణుకు పుట్టించే హారర్ కామెడీతో కమెడియన్ రొమాంటిక్ సినిమాతో కెరీర్ మొదలు పెట్టిన కెతిక శర్మ తెరంగేట్రం చేసిన 4 ఏళ్ల తర్వాత హిట్ అందుకుంది. సింగిల్ సినిమాలో కెతిక లుక్స్ కూడా చాలా బాగున్నాయి. అమ్మడు కాస్త స్లిమ్ గా మారినట్టుగా ఉంది. అవకాశాల కోసం తమని తాము మార్చుకునే హీరోయిన్స్ కి కచ్చితంగా టాలీవుడ్ లో మంచి ఎంకరేజ్ మెంట్ ఉంటుంది. రొమాంటిక్ సినిమాతోనే తెలుగు ఆడియన్స్ లో హాలిలిట్ ఇమేజ్ తెచ్చుకున్న కెతిక ఫైనల్ గా సింగిల్ తో సక్సెస్ రుచి చూసింది ఈ సింగిల్ ఇచ్చిన హిట్ జోష్ తో కెతిక ఇక మీదట ఇదే సక్సెస్ ఫాం కొనసాగిస్తుందేమో చూడాలి. సినిమా కథల విషయంలో హీరోయిన్స్ అందరు చేసే తప్పులనే చేస్తూ వచ్చింది కెతిక శర్మ. కేవలం రెండు డైలాగ్స్, 3 పాటల్లో కనిపించే సినిమాలు చేసినా లెక్క పెట్టుకోవడానికి తప్ప కెరీర్ కు ఎలాంటి ఉపయోగం ఉండదు. ఐతే ఇప్పుడిప్పుడే రియాలిటీని అర్థం చేసుకుంటున్న కెతిక ఇక మీదట కథల విషయంలో జాగ్రత్త పడే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు. సింగిల్ హిట్ జోష్ లో ఉన్న కెతిక ఇదే ఊపులో మరో సినిమా అవకాశం అందుకుని అది కూడా సక్సెస్ కొడితే మాత్రం ఇక అమ్మడికి టాలీవుడ్ కెరీర్ కి ఇబ్బంది ఉండదని ఫిక్స్ అవ్వొచ్చు.

# నాగార్జున సెంచరీ గ్యాంగ్ స్టర్ బ్యాక్ డ్రాప్ లోనా!




కింగ్ నాగార్జున 100 చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా ప్లాన్ చేస్తోన్న సంగతి తెలిసిందే. ల్యాండ్ మార్క్ చిత్రం కావడంతో? పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. కింగ్ నాగార్జున 100 చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా ప్లాన్ చేస్తోన్న సంగతి తెలిసిందే. ల్యాండ్ మార్క్ చిత్రం కావడంతో? పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. స్టోరీ విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ అవ్వడంలేదు. ఇప్పటికే చాలా మంది దర్శకులు స్టోరీలు వినిపించారు. కానీ ఆవేవి కింగ్ ని మెప్పించలేకపోయాయి. నచ్చిన స్టోరీల విషయంలో సరైన డెవలెప్ మెంట్స్ కుదరడంతో ముందడుగు పడలేదు. ఈ నేపథ్యంలో తమిళ్ డైరెక్టర్ రా కార్తీక్ పేరు తెరపైకి వచ్చింది. ఇతడేమి స్టార్ డైరెక్టర్ కాదు. సక్సెస్ రికార్డులేవు. రెండు చోట్లా కూడా ఈ సినిమా పెద్దగా ఆడలేదు. అయితే నాగ్ ఇప్పుడీ డైరెక్టర్ వైపే మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. ఇటీవలే స్టోరీ వినిపించినట్లు ఇప్పటికే ప్రచారంలో ఉంది. వణుకు పుట్టించే హారర్ కామెడీతో కమెడియన్ తాజాగా ఇదొక మాఫియా బ్యాక్ డ్రాప్ లో డిఫరెంట్ జోనర్ కథ అని తెలిసింది. స్టోరీలో ఆ పాయింట్ కే నాగార్జున ఆసక్తిగా ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే ప్రథమార్ధం పూర్తి స్టోరీని నేరేట్ చేసాడట. అది నాగ్ కి బాగా నచ్చింది. ప్రస్తుతం ద్వితియార్ధం కథ రెడీ అవుతుందని సమాచారం. ఇటీవలే స్టోరీకి సంబంధించి పనులు ఎంతవరకూ వచ్చాయని నాగార్జున స్వయంగా ఫోన్ చేసి వివరాలు ఆరా తీసారట. అందుకు కార్తీక్ మరో రెండు..మూడు నెలలు సమయం పట్టొచ్చాని చెప్పారట. దీంతో నాగ్ కూడా కావాల్సినంత సమయం తీసుకుని ద్వితి యార్ధం బాగా ఉండేలా చూడమన్నారట. సెకెండ్ హాఫ్ నచ్చితే నాగ్ సెంచరీ కన్ఫమ్ అయినట్లే. ప్రస్తుతం నాగార్జున 'కూలీ','కుభేర' చిత్రాల్లో కీలక పాత్రలు పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఈ రెండు సినిమా కథలు కూడా గ్యాంగ్ స్టర్ స్టోరీలే. దీంతో నాగ్ ఆ స్టోరీలకు బాగా కనెక్ట్ అయినట్లు కనిపిస్తుంది.

# నోరాతో పోటీపడలేక చేతులెత్తేసారు



ఇటీవల విడుదలైన నెట్‌ఫ్లిక్స్ సిరీస్ లో ఎవరు ముచ్చటించినా నోరా లుక్స్ గురించి , అందం గురించి మాత్రమే మాట్లాడుకుంటున్నారు. బాహుబలి మనోహరిగా నోరా ఫతేహికి ఉన్న గుర్తింపు అంతా ఇంతా కాదు. యూత్ లో నోరాను ఆరాధించి, ప్రేమించే వీరాభిమానులు న్నారు. అందుకే బాలీవుడ్ లో ఎంత పోటీ ఉన్నా, కెరీర్ పరంగా క్షణం తీరిక లేకుండా ఏల్తోంది. తనదైన అందం ఆకర్షణ, అద్భుతమైన డ్యాన్సింగ్ నైపుణ్యంతో నోరా ఫతేహి ఈ డికేడ్ లో గుబులు పుట్టిస్తోంది. ఇటీవల విడుదలైన నెట్‌ఫ్లిక్స్ అందం గురించి మాత్రమే మాట్లాడుకుంటున్నారు. ముఖ్యంగా నోరా బంగారు రంగు బికినీలో గుబులు రేపిన తీరు గురించి చర్చిస్తున్నారు. ఇందులో భూమి పెడ్నేకర్ లాంటి భామ రసవత్తరమైన సన్నివేశాల్లో కనిపించినా కానీ, నోరాషో స్టాపర్ గా నిలిచింది. ఇక ఇందులో ఇషాన్ ఖట్టర్ , భూమి పెడ్నేకర్ ప్రధాన పాత్రల్లో నటించగా, నోరా పరిమిత సమయం మాత్రమే కనిపిస్తుంది. జీనత్ అమన్, సాక్షి తన్వర్, విహాన్ సమత్, మిలింద్ సోమన్, చంకీ పాండే వంటి ప్రతిభావంతులైన తారలు ఈ సిరీస్ లో నటించారు. కానీ ఇది చెత్త కథ, కథనాలతో విసిగించిందని రివ్యూవర్లు పేర్కొన్నారు. ఈ సిరీస్ కి ప్రధాన ఆకర్షణ ఏది? అంటే నోరా ఫతేహి అందచందాలు, బికినీ యాక్ట్ అని చెబుతున్నారు. నోరా ఫోటోలు వీడియోలు కూడా అంతర్జాలంలో వైరల్ అవుతున్నాయి. నోరా ది రాయల్స్ లో ప్రిన్సెస్ ఆయేషా అనే పాత్రలో నటించింది. ఇషాన్ ఖత్తర్ మాజీ ప్రేయసిగా స్టీమీ సన్నివేశాల్లో జీవించింది.



మేఘా హాట్ ఇన్ శారీ

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- sigidiamruth404@gmail.com